డాక్టర్ బి.వి.రామన్ జ్యోతిష గ్రంథావళి

# భావార్ధ రత్నాకరము




ఆంగ్ల మూలం
డాక్టర్ బి.వి.రామన్

తెలుగుసేత
పుచ్ఛా శ్రీనివాసరావు

మోహన్ పబ్లికేషన్స్, రాజమహేంద్రవరము

## విషయసూచిక

| | | |
|---|---|---|
| | అనువాదకుని మనవి | 03 |
| | మొదటిముద్రణకు ముందుమాట | 04 |
| | పరిచయం | 05 |
| 1 | లగ్న తరంగము | 09 |
| | మేషము,వృషభము,మిధునము | |
| | కర్కాటకము,సింహము,కన్య | |
| | తుల,వృశ్చికము,ధనస్సు | |
| | మకరము,కుంభము,మీనము | |
| 2 | ధనయోగములు | 45 |
| | దరిద్రయోగములు | 51 |
| | విద్యా విచారము | 54 |
| | భుక్తి విచారము | 60 |
| 3 | సోదరులు | 64 |
| 4 | వాహనములు అదృష్టము | 67 |
| 5 | శత్రువులు రోగములు | 73 |
| 6 | సప్తమస్థాన ఫలితములు | 76 |
| 7 | ఆరోగ్యము మరియు ఆయుర్దాయము | 80 |
| 8 | భాగ్యభావ ఫలితములు | 86 |
| 9 | రాజయోగములు | 94 |
| 10 | గంగాస్నాన విచారము | 105 |
| 11 | మారక విచారము | 108 |
| 12 | మహాదశా ఫల విచారము | 115 |
| 13 | గ్రహసామాన్య యోగ విచారము | 124 |
| 14 | గ్రహమాలికా యోగ విచారము | 130 |
| 15 | గ్రహస్వక్షేత్రాది విచారము | 140 |

॥ శ్రీరస్తు ॥

॥ శ్రీమద్రామానుజాయనమః ॥

# జ్యోతిఃశాస్త్ర భావార్థరత్నాకరః।

# అథ లగ్నతరంగః

## మేషలగ్నము

మేషలగ్న విచారము

**మేషలగ్నే తు జాతస్య రాజయోగోఽపి లభ్యతే ।**
**చతుర్థపంచమాధీశ సంబంధేన న సంశయః 1**

తా. మేషలగ్నమునందు జన్మించిన జాతకులకు చతుర్థ పంచమాధిపతులకు రవి,చంద్రుల కలయిక చేత నిశ్శందేహంగా రాజయోగము ఏర్పడును.

**మేషలగ్నే తు జాతస్య ధనసప్తమనాయకః ।**
**శుక్రః కరోతి నిధనమితి జ్యోతిషకోవిదుః ॥ 2**

తా. దైవజ్ఞుల అభిప్రాయములో మేషలగ్నమున జన్మించినవారికి ద్వితీయ, సప్తమాధిపతియైన శుక్రుడు మారకుడగును.

**మేషలగ్నే తు జాతస్య భాగ్యాంత్య స్థాననాయకః।**
**దేవేంద్రపూజ్యో రాజ్యస్థ స భవేన్మారకః స్మృత ॥ 3**

తా. మేషలగ్న జాతకులకు భాగ్యవ్యయాధిపతి అయిన గురుడు, దశమస్థానమునందున్న మారకుడగునని చెప్పబడెను.

**మేషలగ్నే తు జాతస్య రాజయోగో న లభ్యతే ।**
**భాగ్యరాజ్యేశ సంబంధమాత్రేణహి న సంశయః ॥ 4**

తా. మేషలగ్నమున పుట్టిన జాతకులకు భాగ్యరాజ్యాధిపతులైన గురు,శనుల కలయికచే రాజయోగము సంభవించదు.

వివరణ

*గ్రంథకర్త ఈ గ్రంథములోని విషయములను వినూత్నంగా,ఆసక్తికరంగా, వివరముగా చర్చించడం జరిగింది. మొదటి 4శ్లోకములలో మేషలగ్నములో జన్మించినవారికి సంబంధించి విశేషములు చెప్పబడ్డాయి.*

*1. **4,5 అధిపతులైన చంద్ర,రవుల కలయికచే రాజయోగము ఏర్పడును.***

*రాజయోగలక్షణములు, అవి కలుగచేసే ఫలితముల అవధివంటి ముఖ్యమైన విషయములను వివరించకపోవుటచే, జాతకపరిశీలన చేసేప్పుడు నేర్పు అనుభవములతోపాఠకులుఈసూత్రములనుఅన్వయము చేయవలసి ఉంటుంది.*

*2. **2,7లకు అధిపతియైన శుక్రుడు మారకుడు.***

*పరాశరుని అభిప్రాయములో ద్వితీయ సప్తమాధిపతి అయినంత మాత్రాన*

మారకముచేసే లక్షణములు ఏర్పడక, ఈలగ్నానికి మిగిలిన మారకులైన బుధ, శనులతో కలసినపుడు మాత్రమే శుక్రుడు మారకుడు అవుతాడు. ఇదే సమయంలో కేరళీయమనే గ్రంథములోను పరాశరుని అభిప్రాయమునే బలపరుస్తూ **"శుక్రస్యాక్షాన్నహన్తాస్యాదితి కేరళనిర్ణయః"** అనగా శుక్రుడు సాక్షాత్తు మారకము చేయడనిని చెప్పబడింది. నా అనుభవములో అనేకమంది జాతకులకు శుక్రమహాదశలో మారకం జరగడం చూసాను.

*3.* ***9,12లకు అధిపతియై గురుడు, 10లో ఉన్నపుడు మారకుడవుతాడు.***

*గురుడు దశమస్థానమునందున్నపుడు మారకుడవుతాడనే ఏ కారణముచేత చెప్పింది స్పష్టముకాదు. అయితే గురునికి దశమస్థానమైన మకరము నీచ అగుటచే శుభాన్ని కోల్పోవడంతో మాకరఫలితాలను కలుగచేస్తాడని గ్రంథకర్త ఉద్దేశముకావచ్చును. మరోవైరు పరాశరులు మేషలగ్నానికి రవి,గురులు శుభులని పేర్కోవడం జరిగింది. కేరళీయములో మేషలగ్నమునకు బుధ,శనులు మారకులని చెప్పడం జరిగింది. అనేక జాతకములు పరిశీలించి న పిదప 3.6స్థానములకు అధిపతిగా బుధుడు మారకసూచకుడవుతాడని తెలుస్తోంది.*

జాతకము1.జననము 5-3-1898 ఉదయం గం.9.00 (ఎల్.యమ్.టి) $13^0$N0, $77^0$E35.

*ఈ జాతకులు(నెం. 1) బుధమహాదశ శన్యాంతరంలో 20ఏట మరణించడం జరిగింది. మారకుడైన శుక్రునితో కలిసిన కారణముగా బుధుడు మారకుడైనట్లు చెప్పవచ్చును.*

*4. 9,10స్థానములకు అధిపతులుగా గురు,శనుల కలయిక రాజయోగమివ్వదు. ఇదే అభిప్రాయమును పరాశరుల వారు వ్యక్తంచేస్తూ గురు,శనుల కలయికచే రాజయోగము ఏర్పడదు.*

**న శుభమ్ యోగమాత్రేణ ప్రవదేత్ శనిజీవయోః ।**

| | | | |
|---|---|---|---|
| | లగ్న | | |
| రవి బుధ శుక్ర | **రాశి** | | చంద్ర కేతు |
| కుజ రాహు | | | |
| | శని | | గురు |

| | | | |
|---|---|---|---|
| | | రవి | గురు శుక్ర |
| బుధ రాహు | **అంశ** | | లగ్న |
| శని | | | కుజ కేతు |
| | చంద్ర | | |

జననకాల శని మహాదశా శేషం. సం 2-3-9 రోజులు

జాతకము 2. జననము 13-10-1860 రాత్రి సుమారు గం.9.00లకు (ఎల్.యమ్.టి) $13^0$N0, $77^0$E35.

| | | | |
|---|---|---|---|
| | లగ్న | | |
| | **రాశి** | | కేతు |
| కుజ రాహు | | | గురు శని శుక్ర |
| | | బుధ | రవి చంద్ర |

| | | | |
|---|---|---|---|
| రాహు | గురు | కుజ చంద్ర | |
| బుధ | **అంశ** | | |
| | | | శుక్ర శని |
| | | లగ్న | రవి కేతు |

జననకాల చంద్ర మహాదశా శేషం. సం 6-1-28 రోజులు.

*మేషలగ్నానికి శని దశమాధిపతియైనా లాభాధిపత్యముకూడా పట్టడంతో శుభ ఫలితాలను పాడుచేసాడు. భాగ్యాధిపతిగా గురుడు శుభుడైనా లాభాధిపతితో కలసిన కారణంగా గురు,శనుల కలయిక ఎటువంటి యోగమునివ్వదు.*

*ఈ జాతకులు (నెం.2) గురుమహాదశా శన్యాంతరంలో ఉద్యోగాన్ని కోల్పోవడం జరిగింది. గురు,శనులిద్దరు పంచమంలో ఉండి ఉచ్చలో ఉన్న కుజునిచే చూడబడడం జరిగింది. అయితే బుధాంతరంలో తిరిగి పదవీలాభము కలిగినా బుధాంతరం చివరలో మరణించడం జరిగింది.*

**మేషలగ్నే తు జాతస్య స్ఫోట శస్త్రవ్రణాదిజమ్ ।**
**భయమస్తి చ జగు ప్రాయశో గణికోత్తమాః ॥ 5**

తా. మేషలగ్నమునందు జన్మించిన జాతకులకు సాధారణముగా స్ఫోటక, వ్రణ, శస్త్రపీడలు కలుగునని గణికోత్తములచే(జ్యోతిశ్శాస్త్రవేత్తలచే) చెప్పబడింది.

**షష్ఠభాష్టమనాథేన యుతో భూమిసుతో యది ।**
**తద్దశాంతర్దశాకాలే నిధనం మూర్ధ్ని కృంతనమ్ ॥ 6**

తా. కుజుడు షష్ఠ,అష్టమాధిపతులతో కలసిన వారి దశలలో కుజాంతర్దశలు వచ్చినపుడు శిరస్సునకు ప్రమాదములు లేదా రోగములు కలుగును.

**మేషే జాతస్య ధనపో వ్యయస్థోపి కవిశ్శుభః ।**
**ఇతరర్క్షే తు జాతస్య వ్యయస్థ ధనపోఽశుభః ॥ 7**

తా. మేషలగ్న జాతకులకు ద్వితీయాధిపతి శుక్రుడు వ్యయమునందున్నను శుభుడగును. ఇతర లగ్నములలో జన్మించినవారికి ద్వితీయాధిపతి 12నందు ఉండడం శుభము కాదు.

**మేషే జాతస్య భౌమస్తు శుక్రేణ సహితో యది ।**
**యోగదో భవితా భూయో మారకోఽపి భవేదసౌ ॥ 8**

తా. మేషలగ్నజులకు కుజుడు శుక్రునితో కలసినచో మారకుడగును. అయితే ఇదే సమయంలో ఈ కుజుడే యోగఫలితములను ఇచ్చును.

**మేషే జాతస్య భౌమస్తు గురుశుక్ర సమన్వితః ।**
**ద్వితీయో యది విద్యేత యోగదో భవతి ధ్రువమ్ ॥ 9**

తా. మేషలగ్న జాతకులకు కుజుడు ద్వితీయమందు గురు,శుక్రులతో కలసిన యోగకారకుడగును.

**మేషే జాతస్య భౌమస్తు గురుశుక్రసమన్వితః ।**
**తృతీయస్థో యది భవేన్నైవ యోగప్రదో భవేత్ ॥ 10**

తా. మేషలగ్న జాతకులకు కుజుడు తృతీయమందు గురు,శుక్రులతో కలసిన ఎటువంటి యోగమును కలుగచేయడు.

**మేషే జాతస్య భౌమస్తు గురుణా చ సమన్వితః ।**
**చతుర్థస్థో యది భవేద్యోగదో భవతి ధ్రువమ్ ॥ 11**

తా. మేషలగ్న జాతకులకు కుజుడు చతుర్థమందు గురునితో కలసిన యోగదాయకుడగును.

**మేషే జాతస్య హి కుజః పంచమస్థో భవేద్యది ।**
**కుజదాయే చ సంప్రాప్తే యోగదశ్చ భవేద్ధ్రువమ్। 12**

మేషలగ్న జాతకులకు కుజుడు పంచమమునందున్న తన దశలో రాజ యోగమును కలిగించును.

వివరణ

*పై8శ్లోకములలోను మేషలగ్నాధిపతి కుజునికి సంబంధించి వివిధయోగ ములను చర్చించడం జరిగింది.*

*1. మేషము లగ్నమై లగ్నాధిపతి 6,8అధిపతులతో కలసి ఉండగా కుజమహాదశ వచ్చిన శిరోరోగములు వచ్చును. ఇక్కడ అష్టమాధిపతి కలయికతో ఈ యోగము ఏ విధముగా ఏర్పడేది గ్రంథకర్త వివరించలేదు. "**షష్ఠభాష్టమనాథేన యుతో భూమిసుతో యది ।**" మేషలగ్నానికి అష్టమాధిపతి కుజుడు. ఈ కారణ ముచే ఈ శ్లోకమును ఈ విధముగా అన్వయం చేసుకోవలసి వస్తుంది. కుజుడు షష్ఠాధిపతితో కలసిన మారకమగును. ఇది ఖచ్చితమైన యోగము. కుజుడు లగ్నాధిపతిగా, బుధునికి షష్టాధిపత్యముతో పాటు తృతీయాధిపత్యము పట్టడము దీనికి బలాన్ని కలిగిస్తోంది.*

*2. 8వ శ్లోకములో శుక్రునితో కలసిన కుజుడు మారకుడగును. ఇది యోగముగా కూడా తీసుకోవచ్చును. జాతకము 2లో బుధుడు తన అంతర్దశలో మంచిఫలితములు ఇవ్వకపోగా మారకానికి కారకుడవ్వడం జరిగింది. అదేవిధ ముగా, లగ్నాధిపతిగా కుజుడు శుభఫలితములు కలిగించగా అష్టమాధిపతిగా*

సప్తమాధిపతితో కూడడం మారకాన్ని సూచనగా చెప్పవచ్చును. ఈ విధంగా వివిధ సూత్రములను అన్వయించుకోవడం ద్వారా గ్రంథకర్త ఉన్నతమైన జ్ఞానాన్ని జాతకమును విచారణ చేసే పద్ధతిని తెలుసుకోవచ్చును.

3. 9వ శ్లోకములో కుజుడు ద్వితీయమునందుండి గురు,శుక్రులతో కలసిన యోగకారకుడగును. 10వ శ్లోకములో ఇదే కలయిక తృతీయములో ఏర్పడి నపుడు అన్నిరాజయోగములు భంగమగును. ద్వితీయాధిపతి శుక్రుడు, భాగ్యాధి పతి కుజుడు. లగ్నాధిపతి శుక్రుడు. లగ్న, ద్వితీయ, భాగ్యాధిపతుల కలయిక విశేష సంపదలకు కలిగించడంతో కుజుడు యోగకారకుడవుతాడు. ఈ యోగము తృతీయములో ఏర్పడడం మొత్తం బలం కోల్పోవడంచే నా అనుభవంలో కుజ,గురు,శుక్రదశలలో అప్పులపాలవ్వడం,అపార్థంచేసుకోవడం, మానసిక ఒత్తిడులు,రోగముల పీడలు కలుగుతాయి.

4. కుజుడు చతుర్థంతో(కర్కాటకంలో) గురునితో కలసిన రాజయోగ మగును. కుజుడు కర్కాటకములో గురునితో కలసివుండగా, వీరితో చంద్రుడు కలసిన అంటే చంద్రుడు పుష్యమినక్షత్రములోను, కుజుడు ఆశ్లేషలోను,గురుడు పుష్యమిలోను ఉన్నపుడు కుజ మహాదశ చంద్రాంతరం,చంద్రదశా కుజాంతరము, గురుదశ చంద్రాంతరం,చంద్ర దశా గుర్వంతరములో రాజయోగము ఏర్పడును. విశేషమైన ఆస్తులు,భూములు,గృహములు, అనుకున్న కోరికలు తీరడం, ప్రభు ఆదరణ,శుభకార్యములుచేయుట అధికారము వంటి శుభఫలితములు ఏర్పడ తాయి. చంద్ర,కుజులలో చంద్రుడు బలహీనుడైన ఈ ఫలితములు కుజ దశలో ఏర్పడతాయి. చంద్రుడు బలయుతుడైన చంద్రమహాదశలో ఏర్పడతాయి. ఇదే స్థితి చంద్ర, గురులమధ్యలో ఏర్పడినగురుమహాదశలో పైఫలితములు ఏర్పడును.

మేషలగ్నములో జన్మించినవారికి చతుర్థమైన కర్కాటకము కుజునికి నీచ అవుతుంది. గురుడు కర్కాటకములో ఉన్నపుడు అది ఉచ్ఛక్షేత్రమైన కారణంగా కుజునికి నీచభంగమై లగ్నాధిపతికూడా అవ్వడంతో రాజయోగమును కలుగ చేస్తాడు.

ఈ విషయములో కుజుడు కీర్తి కలుగచేసినట్లు భాగ్యములు కలుగచేయడం లేదు. నా అనుభవములో పరిశీలించిన జాతకములలో కుజుడు కీర్తి ఇచ్చినట్లు సంపదలను ఇవ్వలేదనే చెప్పవచ్చును.

5. 12వ శ్లోకము ప్రకారము కుజుడు పంచమంలో ఉన్నపుడు కీర్తిని కలుగచేస్తాడు. పంచమస్థానమైన సింహము మిత్ర క్షేత్రము. లగ్నాధిపతిగా పంచమస్థితి చక్కని ఫలితాలను కలిగిస్తుంది. పరాశర,లోమశుల ఉద్దేశంలో జాతకులకు సంతానసౌఖ్యముండదని, అందునా మొదటి సంతానము జీవింపరు. **లగ్నేశే పంచమే మానే సుతసౌఖ్యమ్ చ మధ్యమమ్ ప్రథమ పత్య**

***నాశయేత్ క్రోధీ రాజ ప్రవేశః.*** *కుజుడు యోగకారకుడైనా సంతాన విషయములో సౌఖ్యముండదు.*

*6. శ్లోకము 7ను అనుసరించి మేషలగ్నజులకు ద్వితీయాధిపతి వ్యయస్థితి మంచది. మిగిలిన లగ్నములకు ఇటువంటి స్థితి పాపత్వాన్నే కలిగిస్తుంది. ఇది ముఖ్యమైన గుర్తుంచుకోదగిన విషయము. మేషమునకు ద్వితీయాధి పతి శుక్రుడు. ఈ శుక్రునికి 12వ స్థానమైన మీనము ఉచ్ఛక్షేత్రము అవుతుంది. ఈ కారణంచే ద్వితీయ స్థానాధిపతిగా 12లో బలయుతుడని చెప్పవచ్చును.*

**మేషే జాతస్య హి గురుర్లాభస్థాన స్థితో భవేత్ ।**
**గురోర్దశాయాం సంప్రాప్తావవయోగో భవేద్ధ్రువమ్ ॥ 13**

తా. మేషలగ్న జాతకులకు గురుడు లాభస్థానమునందున్న, గురుదశలో ఎటువంటి యోగమును కలుగచేయడు.

**మేషే జాతస్య షష్ఠేతు బుధభౌమౌ స్థితౌ యది ।**
**తయోర్దశాయాం సంప్రాప్తౌ వ్రణస్ఫోటాది రోగాదౌ ॥ 14**

తా. మేషలగ్న జాతకులకు షష్ఠస్థానములో కుజ,బుధులున్న వారి దశాంతర్దశ లలో వ్రణ,స్ఫోటకాది రోగములు కలుగును.

**మేషే జాతస్య భౌమౌఽపి సప్తమే సంస్థితః కవిః ।**
**స్వార్జితం భాగ్యమాప్నోతి కించిద్ధన ముదీరయేత్ ॥ 15**

తా. మేషలగ్న జాతకులకు కుజ,శుక్రులు కలసి సప్తమమునందున్న, జాతకులు స్వార్జితభాగ్యము స్వల్పధనము కలుగును.

**మేషే జాతస్య భౌమస్తు అష్టమస్థో న యోగదః ।**
**రవిశుక్ర సమాయుక్తః స్వల్పదశ్చ భవిష్యతి ॥ 16**

తా. మేషలగ్న జాతకులకు కుజుడు అష్టమములో ఉన్న యోగమును కలుగ చేయడు. ఇదే స్థానములో రవి, శుక్రులతో కలసిన స్వల్ప రాజయోగ మేర్పడును.

**భాగ్యస్థౌ రవిభౌమౌ చ గురుశుక్రౌ తథైవ చ ।**
**సప్తమస్థో యది శనిః భౌమో యోగవిశేషదః ॥ 17**

తా. మేషలగ్న జాతకులకు భాగ్యస్థానమునందు రవి,కుజులు గురు,శుక్రు లతో కలసివుండగా,శని సప్తమమునందున్న కుజదశ విశేషముగా యోగించును.

**మేషలగ్నే తు జాతస్య లగ్నే రవిభృగూ యది ।**
**గురుణా వీక్షితో నోచేచ్ఛుక్రో యోగప్రదో భవేత్ ॥ 18**

తా. మేషలగ్న జాతకులకు లగ్నమందు రవి,శుక్రులుండి గురువీక్షణ లేకున్న శుక్రమహాదశ రాజయోగమును కలిగించును.

**గురుణా వీక్షితశ్శుక్రో యోగదో న భవేద్ధ్రువమ్ ।**
**గురుణా వీక్షిత స్సూర్యో యోగదో భవతి ధ్రువమ్ ॥ 19**

తా. శుక్రుడు గురునిచే చూడబడినచో శుక్రదశ అవయోగము ఇచ్చును. రవి గురునిచే చూడబడిన రాజయోగము కలుగును.

**మేషలగ్నే తు జాతస్య రవిసౌమ్య సితాస్తథా ।**
**లాభస్థా యది తేషాం చ దశాభాగ్యప్రదా స్మృతా॥ 20**

తా. మేషలగ్న జాతకులకు రవి,బుధ,శుక్రులు లాభస్థానములో ఉండెనేని, ఆ దశలలో రాజయోగములు, అదృష్టములు కలుగును.

**మేషే జాతస్య లగ్నస్థో భానుః కర్కటకే యదీ ।**
**చంద్రో యది భవే జ్ఞాతః రాజయోగం సమశ్నుతే ॥ 21**

తా. మేషలగ్న జాతకులకు రవి మేషమందు. చంద్రుడు కర్కాటకము నందున్న రాజయోగము కలుగును.

**మేషలగ్నే తు జాతస్య శుక్రేజ్యార్యమణో యది ।**
**రాజ్యస్థస్తద్దశాకాలే గంగాస్నానమ్ భవిష్యతి ॥ 22**

తా. మేషలగ్నమునందు జన్మించిన వారికి గురు,శుక్ర,రవులు దశమ స్థానము నందున్న వారి దశలలో గంగాస్నానము సిద్ధించును.

**వివరణ**

*పైశ్లోకములు వివరణాత్మకముగా ఉండుటచే ప్రత్యేక వివరణలు అవసరం లేకున్నా పాఠకులకుసులువుగా అర్థంకావడానకి సంక్షిప్తంగా తెలియ చేస్తున్నాను.*

*(1) లాభస్థానములో ఉన్న గురుడు, స్వదశలో రాజయోగమివ్వడు.*

*(2) కుజ,బుధులు షష్ఠంలో వ్రణాలకు,చర్మరోగాలకు కారకుడవుతాడు.*

*(3) కుజుడు అష్టమంలో స్వక్షేత్రములో ఉన్న ఎటువంటి రాజయోగము కలుగచేయడు, అయితే రవి,శుక్రునితో కలసిన కీర్తిని కలుగచేయను.*

*(4) 7లో కుజ శుక్రులు కలసిన స్వార్జిత భాగ్యము,సంపదలు కలిగి ఉందురు.*

*(5) రవికుజులు, గురుశుక్రులతో కలసివుండగా,శని సప్తమమునందున్న కుజదశ విశేషముగా యోగించును.*

*(6) లగ్నమందు రవి,శుక్రులుండి గురువీక్షణ లేకున్న శుక్రమహాదశ రాజ యోగమును కలిగించును.*

*(8) రవి,బుధ,శుక్రులు 11లోఉన్నపుడు వీరిదశలురాజయోగమును కలిగిస్తాయి.*

*(9) రవి మేషములోను,చంద్రుడు కర్కాటకము లోను రాజయోగము కలిగించును. ఈ యోగము బృహజ్జాతకమునుండి తీసుకోబడినది. (11-2)*

***జాతకము 3.*** *జననము 9-6-1891 ఘ. 55.20 వి.ఘ 19°N0, 72°E00.*

| | | | |
|---|---|---|---|
| | లగ్న శుక్ర | రవి బుధ రాహు | కుజ |
| గురు | **రాశి** | | చంద్ర |
| | | | శని |
| | కేతు | | |

| | | | |
|---|---|---|---|
| | | గురు రాహు | |
| బుధ | **అంశ** | | |
| కుజ శుక్ర | | | |
| లగ్న | కేతు | శని | రవి చంద్ర |

*ఈ జాతకమునందు లగ్నమునందున్న శుక్రుడు గురుని దృష్టి పొందకపోవడం గమనించవచ్చును. ఈ జాతకులు సాధరణ స్థాయినుండి భాద్యతాయుతమైన స్థానమునకు చేరడం గమనించదగిన విషయము.*

జననకాల శని మహాదశా శేషం. సం 13-10-22 రోజులు.

**అథ వృషభలగ్న విచారః**

**వృషభలగ్నము**

**వృషభజాతస్య చ శనిః భాగ్యకర్మేశ్వరో పి వా ।**
**సూర్యసోమసుతాభ్యామ్ వానయుక్రతౌనవ యోగదః ॥ 1**

తా. వృషభలగ్న జాతకులకు శని భాగ్యరాజ్యాధిపతి అయినా యోగకారకుడు కాడు. రవి,బుధులు లగ్నమునందు కలసిన రాజయోగమునిచ్చును.

**వృషభర్క్షే పి జాతస్య రాజ్యేరాహుర్యది స్థితః ।**
**మకరే గురుభౌమౌ వా గంగాస్నానమ్ సమశ్నుతే ॥ 2**

తా. వృషభలగ్న జాతకులకు దశమస్థానమునందు రాహువు, మకరమందు కుజ,గురులున్న గంగాస్నానము లభించును.

**వృషభ జాయమానస్య చతుర్థే యది చంద్రమాః ।**
**గురుణా చ బుధేనాపి వీక్షితో యది యోగదః ॥ 3**

తా. వృషభలగ్న జాతకులకు చంద్రుడు చతుర్ధమందుండి,గురు,బుధులతో చూడబడిన చంద్రదశ యోగించును.

**వృషభే జాయమానస్య కుజస్సప్తమగశ్శుభః ।**
**లాభస్థౌ భానుభాగ్యేశౌ దీర్ఘాయుర్యోగవాన్ సదా ॥ 4**

తా. వృషభలగ్న జాతకులకు సప్తమమునందున్న కుజుడు యోగకారకుడు. రవి భాగ్యాధిపతి శని లాభస్థానముందున్న దీర్ఘాయువు, ఆరోగ్యము కలిగి ఉందురు.

**వృషభలగ్నే తు జాతస్య గురోస్సోమసుతస్య చ ।**
**సంబంధో వీక్షణం వా పి విద్యతే ధనయోగదః ॥ 5**

తా. వృషభలగ్న జాతకులకు గురు, బుధులు కలసినను లేదా పరస్పరము వీక్షించుకున్నను ధనయోగము పట్టును.

**వృషభే జాయమానస్య గురోస్సోమసుతస్య చ ।**
**కుజేన సహసంబంధో వీక్షితో వా భవేద్యది ।**
**విశేష ధనసంప్రాప్తిం న ప్రాప్నోతి న సంశయః ॥ 6**

తా. వృషభలగ్న జాతకులకు గురు,బుధులు కలసినపుడు,వీరిపై కుజుని దృష్టిగాని సంబంధముగాని ఏర్పడిన ధనయోగము పట్టదు.

**వివరణ**

*పరాశరుని అనుసరించి " రాజయోగకరాః షక్రుదేక యేవ రవేః సుతా" అనగా వృషభలగ్న జాతకులకు శని ఒక్కటే రాజయోగమును కలిగించును. పరాశరునిచే ఇంత ఖచ్చితంగా తెలియచేసినప్పటికి ఈగ్రంథకర్త దీనికి వ్యతిరిక్తంగా కేంద్రకోణాధిపతియైనా శని రాజయోగ కారకుడు కాడని చెప్పడం జరిగింది. ఇద్దరు మహారచయితలు భిన్నమైన అభిప్రాయములు చెప్పినను అనుభవములో పరిశీలించినా పరాశర మహర్షి చెప్పినదే ఖచ్చితమైనదని తెలుస్తోంది. ఈ గ్రంథ రచయిత ఎటువంటి సందేహము లేకుండా మొదటి శ్లోకముతో తనఅభిప్రాయము చెప్పడంచేత, ఏకారణముచేత ఇటువంటి అభి ప్రాయము వెలిబుచ్చింది, ఏకారణంగా పరశారునితో విభేదించింది అనే విషయాన్ని పరిశీలిస్తే శనిపాపగ్రహముగా స్వభావసిద్ధమైన ప్రకృతిచే పూర్తి స్థాయిలో యోగించలేడనే అభిప్రాయమునకునకు వచ్చివుండచ్చని తెలుస్తోంది. దీనిపై ప్రొ.సూర్యనారాయణరావుగారి వెలిబుచ్చిన అభిప్రాయాలు నాకు చెవులో వినిపిస్తున్నాయి. శనిఎటువంటి సందేహము లేకుండా రాజయోగ కారకుడైనప్ప టికి ఆ జాతకులు పూర్తిగా అవకాశములను అవి రాజకీయంగానైనా కావచ్చు లేదా ప్రాపంచిక మైనా కావచ్చు వాటిని పూర్తిగా సద్వినియోగము చేసుకోలేని వారై ఉంటారని తెలియచేస్తూ ఇది జాతకములో శనియొక్కస్థితి వీక్షణలపై ఆధారపడి ఉంటుందని తెలియచేసారు. 10లో శనిఉన్నపుడు మంచిస్థితి ఏర్పడి నను, 2లోఉన్నపుడు ధనసంపాదన, కీర్తి ఉన్నా అదేవిధంగా అవి కోల్పోయే అవకాశము ఉన్నట్లు చెప్పవచ్చునేది వీరి అభిప్రాయము.*

*మూడవ శ్లోకములో చంద్రుడు చతుర్ధములో ఉన్నపుడు యోగము నివ్వగలడని చెప్పడం జరిగింది. పరశారుని అభిప్రాయములో వృషభలగ్నానికి చంద్రుడు పాపి. ఈ చంద్రునిపై గురుని దృష్టి ఉన్నపుడు యోగమేర్పడవచ్చును.*

ఐదవ, ఆరవ శ్లోకములు స్పష్టముగా ఉండడం జరిగింది. గురు, బుధుల కలయికచే ఏర్పడే ధనయోగము ఏర్పడవచ్చని తెలియచేసినా వీరితో కుజుడు కలసినపుడు ఈ యోగము బలహీనపడుతుంది. దీనికి కారణము పరిశీలిస్తే వ్యయాధిపతిగా ఈ యోగమును బలహీన పరుస్తాడని చెప్పవచ్చును.

**వృషభే జాయమానస్య గురుసౌమ్య కుజాయది ।**
**పరస్పరయుతార స్సౌమ్యదాయిస్తు ఋణయోగదః ॥ 7**

తా. వృషభలగ్న జాతకులకు గురు,బుధ,కుజులు కలసి ఉన్నను లేదా పరస్పరము వీక్షించుకున్నను బుధ మహాదశలో ఋణములను కలిగించును.

**భౌమదాయస్తు ధనదో గురోర్దాయస్తు మిశ్రదః**
**కేంద్ర స్థితస్య సౌమస్య దాయో యోగప్రద స్స్మృతః ॥ 8**

తా. వృషభలగ్న జాతకులకు కుజదశ ధనయోగము నిచ్చును. గురుదశ మిశ్రమ ఫలితములను కలుగచేయను. బుధుడు కేంద్రమునందున్నపుడు బుధదశ రాజయోగము ధనయోగమును కలిగించును.

**లగ్నస్థౌ బుధశుక్రౌతు సప్తమస్థో గురుర్యది ।**
**బుధదాయస్తు ప్రబలయోగదో వృష జన్మనః ॥ 9**

తా. వృషభలగ్న జాతకులకు బుధ,శుక్రులు లగ్నమునందు,గురుడు సప్తమ స్థానమునందుండగా వచ్చిన బుధమహాదశ ప్రబల రాజయోగమును ఇచ్చును.

**లగ్నస్థౌ కుజశుక్రౌతు మకరస్థో గురుర్యది ।**
**గురుసౌమ్య దశాకాలే భాగ్యం స్యాద్వృష జన్మనః॥ 10**

తా. వృషభలగ్న జాతకులకు కుజ,శుక్రులు లగ్నమునందు,గురుడు మకరము నందుండగా గురు,బుధ దశలు రాజయోగము, భాగ్యయోగమును కలిగించును.

**మందసౌమ్యకుజా భాగ్యే రాహుః కుంభగతో యది।**
**కుజరాహు దశా గంగాస్నానదా వృషజన్మనః॥ 11**

తా. వృషలగ్న జాతకులకు మకరమందు శని బుధ కుజలు, కుంభమందు రాహువు ఉండినపుడు కుజ,రాహు దశలందు గంగాస్నానయోగము కలుగును.

**చంద్రశుక్రౌతు షష్ఠస్థౌ లాభే సౌమ్య గురూయది।**
**గురుదాయేచ సంప్రాప్తే ధనయోగ ఉదీరితః॥ 12**

తా. చంద్ర శుక్రులు షష్ఠస్థానమునందు బుధ,గురులు 11నందు ఉన్నపుడు గురుదశలో ధనయోగము కలుగును.

**శుక్రస్యదాయే సంప్రాప్తే ధనప్రాబల్యమాదిశేత్।**
**భాగ్యయోగం సమాప్నోతి వృషజన్మ న సంశయః॥ 13**

తా. వృషభలగ్న జాతకులకు శుక్రమహాదశ ప్రాప్తించినపుడు విశేషమైన భాగ్యము యోగము నిస్సందేహముగా ఏర్పడును.

**వృషభే జాయమానస్య లగ్నే చంద్రస్థితో యది ।**
**విశేష ధనయోగంతు న ప్రాప్నోతి జాతకః॥ 14**

తా. వృషభలగ్న జాతకులకు లగ్నమునందు చంద్రుడు ఉండినపుడు విశేష ధనయోగము ఏర్పడదు.

**ఇతరర్క్షే జాయమానో భాగ్యవాన్ భవతి ధ్రువమ్। 15**

తా. వృషభ లగ్నము కాకుండా మిగిలిన లగ్నములవారికి,చంద్రుడు లగ్నము నందుండిన భాగ్యయోగము కలుగును.

**వివరణ**

*ఇంతవరకు తెలియచేసిన పై 9 శ్లోకములలో వృషభలగ్నమునకు వివిధ గ్రహముల కలయికచే ఏర్పడే యోగములను గురించి వివరించడం జరిగింది. వీటిని పరిశీలిస్తే.*

*(1) కుజ,గురు,బుధుల కలయికచే పరస్పర స్థితి వీక్షణలుచే రాజయోగము ఏర్పడు తుంది. 5,7లకు అధిపతులుగా బుధ,కుజుల కలయిక రాజయోగమైతే, 8,11లకు అధిపతిగా గురుడు 10వస్థానమునందు మాత్రమే రాజయోగమును కలిగిస్తాడు.*

*(2) కుజ దశలో సంపదలు,గురు దశలో మిశ్రమ ఫలితములు, బుధ దశలో (కేంద్రములందు ఉన్నపుడు కీర్తి,అధికారమును కలిగిస్తాయి.*

*(3) బుధశుక్రులు లగ్నములోను, గురుడు సప్తమంలో ఉన్నపుడు బుధదశయందు ఉత్తమ ఫలితములను కలిగిస్తుంది.*

*(4) శుక్ర,కులుజు లగ్నములోను, గురుడు మకరమునందు ఉన్నపుడు గురు,బుధ దశలో అదృష్టాన్ని కలిగిస్తాయి.*

*భాగ్యస్థానమైన మకరము గురునికి నీచస్థానము అవుతుంది. కుజ,బుధ, శుక్రులు లగ్నము నందున్నపుడు గురునికి నీచ ప్రభావము విశేషంగా తగ్గి శుభఫలితములు ఇవ్వగలిగి ఉంటాడు.*

*(5) 3,6లకు అధిపతులైన చంద్ర,శుక్రులు షష్ఠమందు, బుధ,గురులు 11నందున్నపుడు గురు మహాదశలో విశేషమైన సంపదలు పొందుతారు.*

*(6) లగ్నములో చంద్ర స్థితి ఉన్నపుడు ధనయోగములుండవు.*

**జాతకము 4**. జననము 12-1-1856 మధ్యాహ్నం గం. 12.21 ని॥లు. L.M.T $80^0$N0, $84^0$E00.

| | | | |
|---|---|---|---|
| | చంద్ర రాహు | లగ్న | శని |
| రవి గురు బుధ | రాశి | | |
| | | | |
| శుక్ర | | కుజ కేతు | |

| | | | |
|---|---|---|---|
| గురు | | లగ్న | రాహు |
| | అంశ | | |
| బుధ | | | |
| కేతు | | రవి చంద్ర కుజ శని శుక్ర | |

జననకాల శని మహాదశా శేషం. సం 13-10-22 రోజులు.

*ఈ జాతకము(4)లో గురు, బుధ, రవుల దశమస్థానస్థితి. దశమంలో రవి, బుధుల కలయిక రాజయోగ కారకమవ్వడం వీరితో కలసిన గురుడు రాజయోగమును కలిగించడం జరిగింది. వీరు గురు మహాదశలో విశేషమైన కీర్తి, సంపదలను పొందడం జరిగింది. గురు మహాదశాంతం లో తీవ్రమైన అస్వస్థతకు లోనవ్వడం రాహ్వాంతరంలో(రాహువు వ్యయస్థితి కుజుని వీక్షణ) ఎడమకాలి రెండువేళ్ళు శస్త్రచికిత్సచే తీయించడం జరిగింది. ఇక చంద్ర లగ్నము నుండి పరిశీలిస్తే గురుడు భాగ్యాధిపతిగా 11వస్థాన స్థితి,మరియు ఇతర గ్రహస్థితులు అనుకూలము గా ఉండడం గమనించవచ్చును.*

## అథ మిథునలగ్న విచారః

మిథునలగ్నము

**తృతీయస్థౌ రవిబుధౌ బుధాదయో సమాగమే ।**
**బుధో యోగప్రదస్తస్య యుగ్మజాతస్య భాగ్యదః ॥ 1**

తా. మిథునలగ్న జాతకులకు రవి,బుధులు తృతీయమునందుండగా, బుధ మహాదశ వచ్చేనేని ఈ దశయందు విశేషముగా భాగ్యములు యోగములేర్పడును.

**భృగు భౌమేందవః ఖేటాః ధనస్థానే స్థితౌయది ।**
**శక్రాదయే ధనప్రాప్తిం యుగ్మజాత స్సమశ్నుతే ॥ 2**

తా. మిథున లగ్న జాతకులకు చంద్ర,శుక్ర,కుజులు ద్వితీయమునందున్నపుడు శుక్ర దశయందు ధనప్రాప్తి కలుగును.

**మిథునే జాయమానస్య ధరాసూనుర్ధనే స్థితః ।**
**శని చంద్రా వష్ఠమస్థౌ శనేర్దాయే సమాగమే ॥ 3**

తా. మిథున లగ్న జాతకులకు కుజుడు ద్వితీయమందు,చంద్ర శనులు అష్టమ మందున్నపుడు వచ్చిన శని మహాదశ వచ్చినపుడు-

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Bhavardha+Ratnakaramu**

* * *